ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 19 డిసెంబరు, 2024 | పేజీలు : 3

## ఇండ్ల సర్వేను జాగ్రత్తగా చేయాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జాగ్రత్తగా చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సర్వేచేస్తున్న సిబ్బందికి సూచించారు. బుధవారం కలెక్టర్ కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుర్రపుతండా గ్రామ పంచాయతీ దర్గాతండాలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారు ఫోటోతో సహా ప్రస్తుతం వారు ఉంటున్న ఇళ్ళు మొత్తం కనిపించే విధంగా ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. దరఖాస్తు చేసుకొని వలస వెళ్ళిన వారికి ఫోన్, ఇతర మార్గాల ద్వారా సమాచారం ఇచ్చి గ్రామానికి వచ్చి వారు వివరాలు ఇచ్చే విధంగా ప్రయత్నించాలని అన్నారు. ఆరు గ్యారంటీలకు గతంలో ఎవరైన దరఖాస్తు చేసుకోనట్లయితే ప్రస్తుతం ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని గ్రామ ప్రజలకు సూచించారు. ఎవరైన అందుబాటులో లేకపోతే పాక్షికంగా వివరాలను అప్‌లోడ్ చేసి తర్వాత పూర్తి వివరాలను అప్‌లోడ్ చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, హౌసింగ్ పిడి రాజ్‌కుమార్, ఎంపిడివో బాలరాజురెడ్డి తదితరులు ఉన్నారు.

# దేశానికి ప్రత్యామ్నయం కమ్యూనిస్టుల ఐక్యత మార్గం

### 30న నల్లగొండలో జరిగే సిపిఐ బహిరంగసభ విజయవంతం చేయాలి

### సిపిఐ 100 వసంతాల ఉత్సవాల కరపత్రం విడుదల

### పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి



**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి:** సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భూస్వామ్య పెట్టుబడిదారి విధానం వ్యతిరేకంగా 100 సంవత్సరాల కాలంగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించి సుదీర్ఘ పోరాట చరిత కలిగిన పార్టీ సిపిఐ అపార్టీ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మగ్దూమ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ వంద వసంతాల బహిరంగ సభ కరపత్రం ను విడుదల చేశారు. ఈసందర్భంగా వెంకట రెడ్డి మాట్లాడుతూ 1925డిసెంబర్ 26న కన్పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీగా ఆవిర్భావించి దేశంలో కష్టజీవుల పక్షాన కార్మిక,రైతాంగ, మహిళా, విద్యార్థి, యువజన హక్కుల కోసం నిరంతరం పోరాట నిర్వహిస్తూ ఆర్థిక అసమానతలు లేని సోషలిస్టు సమాజం కోసం అనేక త్యాగాలతో నిర్మితమైన పార్టీ సిపిఐ అన్నారు. 100 సంవత్సరాల సందర్భంగా చిలిపోయిన కమ్యూనిస్టు లు ఐక్యత అయితే పాలక పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీగా ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిపిఐ 100 వసంతాల బహిరంగ సభ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్ జి కళాశాల మైదానంలో ఈనెల 30 న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ కు సిపిఐ జాతీయ కార్యదర్శి,మాజీ ఎంపి డి రాజా, మాజీ జాతీయ కార్యదర్శి నల్లగొండ మాజీ ఎం పి సురవరం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎం ఎల్ ఎ కూనంనేని సాంబశివరావు తోపాటు రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు అనేక సంవత్సరాలు సుదీర్ఘకాలంగా ప్రజా ఉద్యమంలో పాల్గొన్న సీనియర్ కమ్యూనిస్టు నాయకులను సన్మానం చేయడం జరుగుతుందన్నారు..సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ విప్లవాలకు పురిటి గడ్డ అయిన నల్లగొండ జిల్లా కేంద్రంలో సిపిఐ 100 వసంతాల బహిరంగ సభ నిర్వహించుకోవడం జరుగుతుంది అన్నారు.

**జమిలి మోదీ నియంతృత్వానికి నిదర్శనం**

దేశంలో ప్రజలను జమ్మికులు చేసే మూడోసారి అధికారంలోకి చేపట్టిన మోడీ ప్రభుత్వం మళ్లీ జమిలి ఎన్నికల నిర్వహించాలని పార్లమెంట్లో బిల్లు తీసుకురావడానికి సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని ధ్వంసం చేయడం కోసమే ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశాన్ని తెరమీద తీసుకురావడం జరిగిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద విధానాలను అమలు చేయడమే కాకుండా రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి తర ప్రభుత్వాలను పడగొట్టి తమ ప్రభుత్వ ఏర్పరచుకునేందుకు అనేక కుట్రలు చేయడం జరిగిందని ఈ నేపథ్యంలో జెమిలి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. దేశంలో ఇండియాకుటంలోని అన్ని పార్టీలతోపాటు సిపిఐ కూడా జమిలి ఎన్నిక బిల్లు ను వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సినియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి,ఉజ్జిని రత్నాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్ అంజచారి, బంటు వెంకటేశ్వర్లు, నర్సింహా, తీర్పారి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గాదెపాక రమేష్, కె ఎస్ రెడ్డి పాల్గొన్నారు.



## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేద విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని కాశయ్య, భవాని అన్నారు. నాగ యశ్వంత్ జ్ఞాపకార్థంగా తల్లిదండ్రులు కాశయ్య భవానిలు గురువారం మండలంలోని అవంతీపురం మూగ చెవిటి ఆశ్రమ విద్యార్థులకు పండ్లు పంపిణి చేసి ఇన్వర్టర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గంగమ్మ, అమరయ్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంట్లోనుంచి యువతి పరార్



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన బాకి అనూష ఇంటి నుండి తన కుటుంబ సభ్యులకు ఎవరికి చెప్పకుండా సోమవారం వెల్లిపోయినట్లు కుటుంబ సభ్యులు చెప్పడంతో అనూష తమ్ముడు బాకి శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు నార్కట్‌పల్లి ఎస్ఐ డి క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తిమ్మాయిపాలెంలో గ్రామసభ

**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్ :** మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ భాగంగా ప్రాజెక్ట్ టీం ఫోర్ తావాసిల్దార్ మధుసూదన్‌రెడ్డి బుధవారం గ్రామసభ నిర్వహించారు, ఈ సంధర్బం గా ఆయన మాట్లాడుతూ అసైన్ మెంట్ కమిటీ ద్వారా అతి త్వరలో పట్టాలు ఇస్తామన్నారు, రైతులు ఏమైనా తప్పులు ఉన్నట్లయితే దరఖాస్తు ఇచ్చి సరి చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ వినోద్, కాంగ్రెస్ యువ నేత మేరావత్ మునినాయక్, నాగేందర్ నాయక్, హనుమా నాయక్ పాల్గొన్నారు.

## పెద్దులు మృతి పార్టీకి తీరని లోటు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండలంలోని చిన్న నారాయణ పురం గ్రామానికి చెందిన మెరుగు పెద్దులు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృత దేహంపై మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రాగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి,కొప్పు శ్రవణ్,దండు రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్ రద్దు చేయాలి



**ప్రజాపక్షం/చింతపల్లి:** మండలంలో అక్రమ డిప్యూటేషన్లపై పనిచేస్తున్న ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు రద్దు చేయాలని టిఎస్ యుటి ఫ్ చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యాధికారి నీరడు అంజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిలివేరు నారాయణ, ముసుగు ఆనంద్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా డిప్యూటేషన్స్ లేని సందర్భంలో కొంతమంది ఉపాధ్యాయులు తమ సొం త ప్రయోజనాల కోసం విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, వారి భవిష్యత్తును గాలికొదిలి వివిధ పాఠశాలలకి డిప్యూటేషన్ పై వెళ్లారన్నారు. అక్రమ డిప్యూటేషన్ పై పోలేపల్లి రామ్ నగర్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, ఎంపిపిఎస్ చింతపల్లి లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దుచేసి వారి సొంత పాఠశాలలకు వెంటనే పంపించాలని వారు ఎంఈఓను కోరారు.

## పౌష్టికాహారం సద్వినియోగం

**ప్రజాపక్షం/ మర్రిగూడః** అంగన్వాడీ కేంద్రాలలో తల్లులకు అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ ముమ్మడి యశోద వివరించారు. బుధవారం మండలములోని ఎరుగండ్లపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు రజిత, మమత, ఆశా వర్కర్లు, తల్లులు, చిన్నారులు ఉన్నారు.

## అయ్యప్ప నామ స్మరణంతో మార్మోగిన శ్రీనగర్ కాలనీ



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో బుధవారం శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప గురుస్వాములు, అర్చక స్వాములు శాస్త్రయుక్తంగా అభిషేకాలు,మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించగా ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది.మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చైతన్య దంపతులు,కుటుంబ సభ్యులు ఈ మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనగా అభిషేకాలు నిర్వహించిగా పంచామృతాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. పదునెట్టాంబరి పూజలు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప గురు స్వాములు,స్వాముల అందరి సహకారంతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, శ్యామ్ గురు స్వామి, కొలను రవికుమార్, అశోక్, మేడం విశ్వ ప్రసాద్, రాంపాటి శ్రీను గురు స్వామి, కోమటిరెడ్డి పృధ్విధర్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, పలువురు అయ్యప్ప గురు స్వాములు, స్వాములు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## 19న వాహనాల వేలంపాట

**ప్రజాపక్షం/కోదాడ:** ఈనెల 19న కోదాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ చేసిన రెండు వాహనాలను బహిరంగ వేలంపాట వేయనున్నట్లు కోదాడ ఎక్సైజ్ సిఐ శంకర్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాటుసారాయి, బెల్లం కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన ఆటో, బోలేరో వాహనాలను వేలంపాట వేయనున్నట్లు, వేలంపాటలో పాల్గొనే వారు అదే రోజు ఉదయం 9 గంటలకు స్టేషన్ ముందుగా ధరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థులకు కామర్స్ బోధించుటకు, 9వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం బోధించుటకు ఎంకామ్, బిఇడి అభ్యర్థులను దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19, 20వ తేదీలలో నేరుగా పాఠశాలలో సంప్రదించాలని, వారికి డెమో క్లాసులు నిర్వహించి వెంటనే ఎంపిక చేస్తామని అన్నారు. ఆసక్తి గల వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## తిరుపతికి పాదయాత్రగా బయలుదేరిన పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సూర్యాపేట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి ఇరుముళ్లతో వెళ్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నమయ్యరాము, కోడి శివ లు తెలిపారు. ఈ పాదయాత్రకు పిసిస సభ్యులు, పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి అంజద్‌అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చెంచల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పోటు శ్రీనివాసరావు ఆశయ సాధనకు యువత కృషి

**ప్రజాపక్షం/మునగాల:** పోటు శ్రీనివాసరావు ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సిపిఎం మండల కమిటిసభ్యులు నందిగామ సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో పోటు శ్రీనివాసరావు రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావు చిన్నతనం నుండి ఎర్రజెండా పట్టుకుని ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించిన మహనీయుడు అని, ఆయన లేకపోవడం సిపిఎం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, సిపిఎం నాయకులు రావులపెంట బ్రహ్మం, వట్టెపు చిన్న సైదులు, ఇంటూరి హుస్సేన్, ముల్కలపల్లి సైదులు, పేరెబోయిన నాగలింగం, అత్తర్‌పాషా పాల్గొన్నారు.



# సిఎం కప్ జిల్లాస్థాయి పోటీలు

**ప్రజాపక్షం/యాదాద్రి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలు టిజిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ భువనగిరి , ప్రభుత్వ జూనియర్ కాలేజీ భువనగిరిలో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 18వ తేదీ ఉదయం 9.00 గంటలకు యోగ, చెస్, ఫుట్ బాల్, సైక్లింగ్, బాస్కెట్ బాల్, నిర్వహించబడినవి. ఈ సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కె.ధనంజనేయులు మాట్లాడుతూ సీఎం కప్ గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రాంతాల్లో ఎంపికైన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో తేదీ 16 నుండి ప్రారంభించుకొని 21 వరకు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క క్రీడాకారుడు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు మాత్రమే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా



స్ఫూర్తితో ఆడాలని వారన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడాకారుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం పోటీలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖోఖో అసోసియేషన్ సెక్రటర్ నాతి కృష్ణ మూర్తి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ గోపాల్, దశత్ రెడ్డి, పాండురంగం, రఘువీర్, కేశనాగులు వివిధ క్రీడల పిడిలు, పిఈటీలు క్రీడాకారులు విద్యార్థి విద్యార్థులు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## క్షీణిస్తున్న నరేందర్ ఆరోగ్యం

**ప్రజాపక్షం/భువనగిరి :** ప్రజలకు కావాల్సిన విద్య,వైద్యం,ఉపాధి,భూమి,ఇల్లు సాధనకు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ మహారాజ్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్య, నాణ్యమైన ఉచిత వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి, భూమి లేని వారికి ఒక ఎకరం భూమి, ఇల్లు లేనివారికి 200 గజాల ఇంటి స్థలం కేటాయించే వరకు దీక్ష కొనసాగుతుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఐదు డిమాండ్‌లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాగా మంగళవారం నుండి ఏమి



తినకపోవడంతో నల్ల నరేందర్ ఆరోగ్యం కొద్ది కొద్దిగా క్షినిస్తుంది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా నాయకులు లింగస్వామి, శాంతి కుమార్, శివ, శ్రీకాంత్, సాయి, నరెందర్, స్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్‌ను సందర్శించిన డిసిసి ఉపాధ్యక్షుడు

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ వలిగొండ కార్యాలయంను బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సందర్శించారు. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు డిసిసి ఉపాధ్యక్షుడునీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బల్గూరి వెంకట్ రెడ్డి, కార్యదర్శి దేశపాక కృష్ణ స్వామి, కోశాధికారి మార్క భగవంత గౌడ్, మీడియా ప్రతినిధి సంగిశెట్టి క్రిస్టఫర్, సభ్యులు బొడిగే సుదర్శన్, నీలం నరేందర్, జర్నలిస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఆపన్న హస్తం అర్బన్ బ్యాంక్ ఇన్సూరెన్స్ పాలసీ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రమాదవశాత్తు చనిపోయిన ఆపదలో ఉన్న కుటుంబానికి ఆపన్న హస్తంలా పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ద్వారా ఇన్సూరెన్స్ పాలసీ బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తుందని బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అన్నారు. ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించిన కుడికాల వెంకటేశం బాధిత కుటుంబానికి బీమా చేసిన పాలసీ రూ.1.25 లక్షలను బుధవారం చెక్కును అందజేశారు. ఖాతాదారులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అనుబంధ సంస్థల ద్వారా అనుసంధానమైన ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా వచ్చే బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బ్యాంకు పారదర్శక సేవలను గమనించి ఉత్తమ సేవలను పెంపొందేందుకు తమ బ్యాంకులో ఖాతాదారులుగా చేరాలని కోరారు. బ్యాంక్ పాలకమండలి డైరెక్టర్లు బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, రచ్చ శ్రీనివాస్, బ్యాంక్ ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## 29న బ్రాహ్మణ మహా సమ్మేళనం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** ఈనెల 29న హైదరాబాదులో రవీంద్ర భారతిలో జరిగే బ్రాహ్మణ మహా సమ్మేళనం కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా బ్రాహ్మణులు శాఖ భేదం లేకుండా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారం రమేష్, రామేశ్వరరావు కోరారు. బుధవారం బోనగిరిలోని పతలకట్ట సోమేశ్వరాలయంలో సమ్మేళన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దలు ఆర్కల్ వేణుగోపాలరావు కోట నీలిమ విచ్చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుపల్ల విశ్వేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కప్పగంతుల నాగరాజు శర్మ, కోటేశ్వర శర్మ, భవాని ప్రసాద్ పాల్గొన్నారు.






## సిపిఐ 100 వసంతాల ఉత్సవాలు జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** భారతదేశంలో సిపిఐ పార్టీ ఘనమైన చరిత్ర ఉన్నదని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పట్టణ కౌన్సిల్ సమావేశం దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి పాల్గొని మాట్లాడారు. భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో అగ్రభాగాన నిలబడి జైలు జీవితాలు అనుభవించి ప్రాణ త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ ది అని కొనియాడారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఘనత సిపిఐ పార్టీకి ఉందని అన్నారరు. ఈనెల 26కు పార్టీ పుట్టి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్గొండలో ఉమ్మడి జిల్లా భారీ బహిరంగ సభ వేడుకలకు భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దొరేపల్లి శంకర్, చామల అశోక్‌కుమార్, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, జి.రాజారామ్, పట్టణ కౌన్సిల్ సభ్యులు ఎండి పాషా, పెంద్ర కృష్ణ, ఎడెల్లి శ్రీకాంత్, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి పాల్గొన్నారు.

## 19న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం



**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేట జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 2024 ఈనెల 19న నిర్వహించబడటానికి కావాల్సిన ఏర్పాట్లను సర్వం సిద్ధం చేస్తున్నట్లుగా సూర్యాపేట జిల్లా సైన్స్ అధికారి, డిఎస్‌వో ఎల్.దేవరాజు తెలిపారు. బుధవారం కోదాడలోని సిసిరెడ్డి కాన్వెంట్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న ప్రదర్శన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్లకు సంబంధించిన ప్రదర్శనల రిజిస్టర్ రిజర్వేషన్ ప్రక్రీయ పూర్తయినట్లు తెలిపారు. నేడు మిగిలిన డివిజన్ల వారు రిజిస్టేషన్ ప్రక్రీయ పూర్తి చేసుకోవాలన్నారు. వివిధ కమిటిలకు సంబంధించిన కన్వీనర్లు, కోకన్వీనర్లు సభ్యులు ప్రదర్శనలకు సంబధించిన విద్యార్థులతో గైడ్ టీచర్స్ సకాలంలో హాజరుకావాలని కోరారు.

## మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం

**ప్రజాపక్షం/కోదాడ:** ఎస్సీ వర్గీకరణ అమలుకు మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ దక్షణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతబాబు మాదిగ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని ఈనెల 13 నుండి కోదాడ నియోజకవర్గంలో మాదిగలను చైతన్యపర్చేందుకు చేపట్టిన బైకు ర్యాలీ ముగింపు సందర్భంగా కోదాడ పట్టణంలోని అంబేద్కర్‌కాలనీలో బారీర్యాలీ నిర్వమించి అనంతరం జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం బాధకరమన్నారు. వర్గీకరణ చేసిన తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని కోరారు. జనవరి 19న జరిగే మాదిగల గర్జన సభకు గ్రామస్థాయి నుండి మాదిగలంతా ఐక్యమై తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాణాల అబ్రహం, పల్లెటి లక్ష్మణ్, ఏర్పులచిన్ని మాదిగ, కౌన్సిలర్ గంధం యాదగిరి, కంభంపాటి శ్రీను, గంధం పాండు, రంగయ్య, పిడమర్తి బాబురావు, ఏర్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజల సంపదను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొల్లగొడుతుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతుందని ఆరోపించారు. దేశంలో రోజురోజుకు మైనార్టీ మతాలపై దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి రుణమాఫీ వర్తింప చేయలేన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, పిలుట్ల సైదులు, సైదమ్మ, రమేష్, రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మంగా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల నరేష్ మరణించడంతో బుధవారం నరేష్ కుటుంబాన్ని 2005/2006 బ్యాచ్‌కు చెందిన నరేష్ మిత్రులు రూ. 26వేల ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అట్ల రంజిత్‌రెడ్డి, పూల వెంకటయ్య, శేఖర్, చిరంజీవి, నరేష్ పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడిగా మద్దెపురం రాజు ఎన్నిక



**ప్రజాపక్షం/గుండాల :** చౌటుప్పలలోని ఎస్ఎం గార్డెన్‌లో ఈనెల 15 నుండి 17 వరకు జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం మూడవ జిల్లా మహాసభలలో గుండాల మండలం నూనెగూడెం గ్రామానికి చెందిన మద్దెపురం రాజు సిపిఎం జిల్లా కమిటి సభ్యునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ సారి తన ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సమ్మ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/దేవరకొండ :** మండల పరిధిలోని తాటికోల్ గ్రామానికి చెందిన గుండూరి రామచంద్రం తల్లి గుండూరి నర్సమ్మ మృతి బాధాకరం అని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం తాటికోల్ గ్రామంలో నర్సమ్మ పార్థివ దేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు గోపాల్, సయ్యద్ ఉన్నారు.



# జలయజ్ఞంతో అన్ని గ్రామాలకు సాగునీరందించాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్:** జల యజ్ఞంలో భాగంగా గోదావరి జలాలను ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీరు అందించి చేరువులు నింపాలని గిరిబోయిన గూడెం, మేడికుంటపల్లి, రాయకుంటపల్లి, గంగబాయి, వర్టూర్, దుర్సగానిపల్లె, చందేపల్లి, సింగారం చామాపూర్, తేర్యాల వరకు అన్ని చెరువులను గోలుసుకట్టు ద్వారా నింపాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను మండల ప్రజలు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇరిగేషన్ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడుతూ తక్షణమే సర్వే నిర్వహించి ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండ రంగయ్య, మాజీ జెడ్పిటిసిలు కొంతం మోహన్ రెడ్డి, గంగపురం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాని సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదుల్ల సురెందర్ రెడ్డి, కంకాల ఎల్లేందర్, భూమండ్ల శ్రీనివాస్, రాజశేఖర్, మల్లయ్య, కొల్లూరి యాదగిరి, కోరటికంటి శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు దుప్పట్లు ,చీరలు అందజేత



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలో ప్రతి నెల గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 22మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులను అందజేస్తుంది. అందులో భాగంగా చండూరు మున్సిపాలిటీలోని నిరుపేద కుటుంబాల స్థితిగతులను చూసిన చండూరు ఎస్ఐ ఎన్. వెంకన్న 15 రోజుల నుండి విపరీతమైన చలిఉన్నదని గమనించి అట్టి నిరుపేదలకు దుప్పట్లు, చీరలను అందజేయాలని కోరుతూ గాంధీజీ విద్యా సంస్థలలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులుకు అందజేయగా బుధవారం అట్టి నిరుపేదలకు డాక్టర్ కోడి శ్రీనివాసులు దుప్పట్లు, చీరలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ దయార్ధ హృదయంతో ఎస్ఐ వెంకన్న పేదలకు దుప్పట్లు , చీరలను పంపడం ఆయన సేవా గుణానికి నిదర్శనమన్నారు. దుప్పట్లు, చీరలను అందుకున్న నిరుపేదలు ఎస్ఐ కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/చండూరు /గట్టుప్పల :** ఈ నెల 19,20తేదీలలో గట్టుప్పల తహసీల్దార్ కార్యాలయం ముందు తలపెట్టిన రెండు రోజుల ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం గట్టుప్పలలో చాపల మారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలని, మహిళలకు 2500 ఇవ్వాలని, నూతన ఆసరా పెన్షన్ లు ,నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ్మ, పార్టీ నాయకులు కర్నాటి సుధాకర్, బొట్ట శివకుమార్, నగేష్ , రాములు , శ్రీనివాస్ , నర్సింహ్మ, యాదగిరి, కృష్ణ , వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రక్త పరీక్షా శిబిరం

**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామంలో వైఆర్‌జి కేర్ లింక్ వర్కర్ సంస్థ వారి ఆధ్వర్యంలో రక్త పరీక్షల క్యాంపును నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సెక్రటరీ సైదులు, దేవరకొండ ఏరియా హాస్పటల్ ఐసిటిసి కౌన్సిలర్ నందులాల్‌లు మాట్లాడుతూ హెచ్ఐవి మీద పూర్తి అవగాహన కల్పిస్తూ అరక్షిత లైంగిక సంబంధాల ద్వారా గాని కలుషిత సూదులు, సిరంజులు, కలుషిత రక్త మార్పిడి ద్వారా హెచ్ఐవి సోకిన గర్భవతి అయిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి వ్యాపించే అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు హెచ్ఐవి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పల్లె దవాఖానా మెడికల్ ఆఫీసర్ శ్వేత, ఏఎన్ఎం నీలవేణి, లింక్ వర్కర్స్ స్కీం సంస్థ సూపర్‌వైజర్ బాలజ్యోతి, వైఆర్‌జికే కేర్ లింగ్ గ్రామ వర్కర్ రజిత, ఆశాలు ప్రజలు పాల్గొన్నారు.




## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ముందు ధర్నా

**ప్రజా పక్షం/ తిరుమలగిరి సాగర్ :** కెజిబివిఉపాధ్యాయునీలు సమ్మె బాట పట్టడంతో విద్యార్థినులకు బోధన నిలిచిపోయిందని ఎస్ఎఫ్ఐ డివిజన అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ , కోర్ర రమేష్ అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ విద్యార్థులతో కలిసి పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈ నెల ఆరు నుండి సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే, ఇందులో భాగంగా కస్తూర్బా విద్యాలయాల్లో బోధన సిబ్బంది (కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్) బోధనేతర సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నారు, విద్యార్థులకు విద్యాబోధన చెప్పేది ఎవరని ప్రశ్నించారు, విద్యార్థులు మా టీచర్ల డిమాండ్ నెరవేర్చాలి, మా టీచర్లు మాకు క్లాసులు చెప్పాలని విద్యార్థులు నినాదించారు. తక్షణమే విద్యార్థులకు తరగతి గదులు జరిగేలా చూడాలని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు అని చెప్పేసి అన్నారు, ఈ కార్యక్రమంలో శివాని, మహేశ్వరి ,శశిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభం

**ప్రజాపక్షం/అనంతగిరి:** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా దయాగ్నొస్టిక్ సెంటర్‌ను అమీనాబాద్‌లో ప్రారంభించడం ఎంతో సంతోషకరమని డెలిగెట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో శ్రీసూర్య దయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఆధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన సెంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల కోటేశ్వరరావు, దేగ శ్రీధర్, వీరస్వామి, అంబటికర్ర శ్రీనివాస్, ముత్తినేని కోటేశ్వరరావు, చిలకమూడి విశ్వేశ్వరరావు, సాదె కోటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది ప్రజా పోరాటాల కాలం




**ప్రజాపక్షం/భువనగిరి:** సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలు డిసెంబర్ 15, 16, 17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో 320 మంది ప్రతినిధులతో అత్యంత ఉత్సాహపూరితంగా జిల్లా మూడవ మహాసభలు నిర్వహించుకుని మహాసభలలో ప్రజా సమస్యలపై, జిల్లా సమగ్రాభివృద్ధిపై అనేక తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాలను చేయడం కోసం సిపిఎం ముందుకుందని రాబోయేది ప్రజా పోరాటాల కాలమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం సుందరయ్య భవనంలో పత్రికా మిత్రులు సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటింటి సర్వే



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని 25వ వార్డు సంతోష్‌నగర్ కాలనీవాసులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా గత ఏడాది డిసెంబర్ నెలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల అర్హుల లిస్టును పరిశీలించేందుకు ఇంటింటి సర్వేలో భాగంగా బుధవారం 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గోదాల జానకి రాంరెడ్డి, ఆఫీసర్ సతీష్‌లు ఇంటింటికి తిరిగి అర్హుల జాబితాను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. వారి వెంట కాలనీవాసులు మామిడాల సుదర్శన్, గంజి లక్ష్మీ , జయమ్మ, దుర్గ, నాగలక్ష్మీ , రమ్య, శ్రీనివాస్, వెంకటరెడ్డి, ఒరుగంటి శివ, సంతోష్ పాల్గొన్నారు.

## వింటర్ ఫెస్ట్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని ఐప్లే అండ్ విజర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం వింటర్ ఫెస్ట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శీతాకాలంలో చలి నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాఠశాల ప్రిన్సిపల్ కే. సౌమ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. శీతాకాలంలో వేడి ఆహార పదార్థాలను, గోరు వెచ్చని నీటిని తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. శీతాకాలంలో వైరల్ జ్వరాల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఐస్‌క్రీంలు, చల్లటి పదార్థాలను తీసుకోకుడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, కావ్య, ప్రమీల, అయేషా, స్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

